గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

వాతావరణ సూచన : 08-01-2021

చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2021-01-08 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)

| వాతావరణ కారకం | 2021-01-09 | 2021-01-10 | 2021-01-11 | 2021-01-12 | 2021-01-13 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 2.0 | 2.0 | 2.0 | 2.0 | 0.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 28.7 | 27.4 | 28.8 | 25.8 | 27.2 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 21.9 | 22.4 | 22.9 | 21.9 | 20.8 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 89 | 87 | 87 | 86 | 84 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 54 | 54 | 54 | 50 | 49 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 3.7 | 6.8 | 5.5 | 5.7 | 3.9 |
| గాలి దిశ (డిగ్రీ) | 69 | 68 | 70 | 70 | 68 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 7 | 7 | 8 | 7 | 5 |

## వాతావరణ సూచనలు :

రాగల అయిదు రోజులలో ఆకాశం మేఘావృతమై ఉండి అక్కడక్కడా తేలికపాటి జల్లులు కురిసే అవకాశం వుంది. గరిష్ఠ ఉష్ణోగ్రతలు 25-29 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రతలు 21-22 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

వరిలో జింకు ధాతు లోపం కనిపించే అవకాశం వుంది. నివారణగా జింకు సల్ఫేట్ 2 గ్రా. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

మామిడి పంటలో పక్షి కన్ను తెగులు నివారణగా కార్బండిజెమ్ 1 గ్రా. (లేక) థయోఫినేట్ మిథైల్ 1 గ్రా./లీ. నీటికి చొ.న పిచికారి చేసుకోవాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుతం పూత దశలో ఉన్న వేరుశనగ పంటలో అంతరకృషి చేపట్టి ఎకరాకు 200 కిలోల చొ.న. జిప్సం మొక్క వరుసల మధ్య చాళ్లలో వేసుకోవాలి. • ప్రస్తుతం వేరుశనగ పంటలో ఆకు తినే పురుగులు ఆశించి నష్ట పరిచే అవకాశం వుంది. నివారణగా థయోడికార్బ్ @ 1 గ్రా. (లేక) నొవల్యురాన్ 1 మి.లీ. (లేక) క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వరి | • ప్రస్తుత వాతావరణం వరిలో ఆకుముడుత పురుగు ఆశించడానికి అనుకూలం. నివారణగా కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 2 గ్రా. (లేక) క్లోరంధ్రనిలిప్రోల్ 0.3 మి.లీ. (లేక) అసిఫేట్ 1.5 గ్రా./ లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. • ప్రస్తుత వాతావరణం వరిలో ఉల్లికోడు ఆశించడానికి అనుకూలం. నివారణగా కార్బోఫ్యురాన్ 3జి గుళికలు ఎకరాకు 10 కిలోల చొప్పున వెదజల్లుకోవాలి (లేక) మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ./ లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. • వరిలో జింకు ధాతు లోపం కనిపించే అవకాశం వుంది. నారు మడిలో ఆకులు మీద తుప్పు మచ్చలు కనిపిస్తే జింకు లోపంగా గుర్తించి లీటరు నీటికి జింకు సల్ఫేట్ 2 గ్రా. / లీ. నీటికి చొ.న. 5 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చేసుకోవాలి. • ప్రధాన పొలంలో ఆకు ఈనెల మీద తుప్పు మచ్చలు వుండి మొక్క గిడసబారిపోయి ఎరువులు వేసిన కూడా ఎదగక పోయినపుడు జింకు లోపంగా నిర్ధారించుకొని 2 గ్రా. / లీ. నీటికి చొ.న. 5 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారి చేసుకోవాలి. |
| బ్లాక్ గ్రామ్ | • ప్రస్తుతం మినుము మరియు పెసర పంటలలో పల్లాకు తెగులు వ్యాపింపజేయు రసం పీల్చు పురుగుల నివారణకు మోనోక్రోటోఫాస్ 1.6 గ్రా. (లేక) అసిఫేట్ 1.5 గ్రా./లీ. నీటికి చొ.న. కలిపి పంటపై పిచికారి చేసుకోవాలి (లేక) తెల్ల దోమ నివారణకు అసిటామప్రైడ్ 2 గ్రా./ లీ. నీటికి చొ.న. కలిపి పంటపై పిచికారి చేసుకోవాలి • ప్రస్తుతం మినుము మరియు పెసరలో మారుకా మచ్చల పురుగు ఆశించే అవకాశం వుంది. నివారణగా థయోడికార్బ్ @ 1 గ్రా. (లేక) నొవల్యురాన్ 1 మి.లీ. + నువాన్ 1 మి.లీ./లీ. నీలికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేసుకోవాలి. |
| కంది | • ప్రస్తుతం కందిలో మారుకా మచ్చల పురుగు ఆశించే అవకాశం వుంది. నివారణగా థయోడికార్బ్ @ 1 గ్రా. (లేక) నొవల్యురాన్ 1 మి.లీ. + నువాన్ 1 మి.లీ./లీ. నీలికి చొ.న. కలిపి పంట పై పిచికారి చేసుకోవాలి. |
| టమోటా | ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు టమోటాలో ముందుగా ఆశించు మరియు ఆలస్యంగా ఆశించు ఆకు ఎండు తెగులు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా క్లోరోథలోనిల్ 2 గ్రా. (లేక) రెడోమిల్ ఎం.జెడ్ 2.5 మి.లీ. /లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| చెరుకుగడ | • ప్రస్తుతం చెరకు నాట్లు వేస్తున్న రైతులు ఎకరాకు కావలసిన 3 కళ్ళ ముచ్చెలను 300 లీ. నీటిలో 150 గ్రా. కార్బెండిజెం మరియు 600 మి.లీ. మలాథయాన్ కలిపిన ద్రావణంలో 15 నిమిషాలు ముంచి నాటుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మామిడి | • ప్రస్తుత వాతావరణ పరిస్థితులకు మామిడి పంటలో పక్షి కన్ను తెగులు ఆశించి నష్టపరిచే అవకాశం ఉంది. నివారణగా కార్బండిజెమ్ 1 గ్రా. (లేక) థయోఫినేట్ మిథైల్ 1 గ్రా./లీ. నీటికి చొ.న పిచికారి చేసుకోవాలి. • పూమొగ్గ దశలో వున్న మామిడి పంటలో పొటాషియం నైట్రేట్ (13-0-45) 10 గ్రా./లీ. నీటికి చొ.న పిచికారి చేసుకోవాలి. |
| మిరప | ప్రస్తుతం మిరప పంటలో పైముడుత మరియు లోముడుత ఆశించే అవకాశం వుంది. నివారణగా ఫాసలోన్ (జొలాన్) 3 మి.లి. (లేక) డైఫెంతియురాన్ 1 గ్రా. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| వంకాయలు | కూరగాయ పంటలలో పచ్చ పురుగు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా లార్వాలను ఏరివేసి గ్రుడ్డు దశ మరియు మొదటి దశ లార్వాలను నివారించుటకు 5 శాతం వేప గింజల కషాయం పిచికారి చేయాలి. ఉధృతి అధికంగా ఉన్నప్పుడు థయోడికార్బ్ 1 గ్రా. (లేదా) నొవల్యురాన్ 1 మి.లీ. / లీ. నీటికి కలిపి పిచికారి చెయ్యాలి. |

## కోళ్లు ప్రత్యేక సలహా:

| కోళ్లు | కోళ్లు ప్రత్యేక సలహా |
|---|---|
| చికెన్ | • ప్రస్తుతం ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశం ఉన్నందున కోళ్ళ షెడ్లలో సాధారణ ఉష్ణోగ్రతలు ఉండేలా ఇన్ఫ్రా రెడ్ బల్బులు గాని కృత్రిమ ఇంకుబేటర్ల ద్వారా గాని సాధారణ ఉష్ణోగ్రతలను ఉండేలా చూసి కోళ్ళ షెడ్లలో సరైన గాలి, వెలుతురు సోకేలా చర్యలు తీసుకోవాలి. |